మహబూబ్‌నగర్‌లో నిమిషం నిబంధనతో గేటు బయటే ఉండిపోయిన అభ్యర్థులు

నిమిషం నిబంధనతో..
12 మంది పరీక్షకు దూరం

అభ్యర్థిని కేంద్రంలోకి తీసుకెళ్తున్న ఏఎస్సై

మహబూబ్‌నగర్ విద్యావి భాగం, నవంబర్ 17 : పరీక్షల్లో నిమిషం నిబం ధన.. అరకొర సదుపా యాలు అభ్యర్థులకు ఇ బ్బందిగా మారాయి. పూర్తి స్థాయిలో సౌక ర్యాలు కల్పించామని ప్రభుత్వం చెబు తున్నా.. క్షేత్ర స్థాయిలో లోపాలు వెలుగు చూస్తున్నాయి. పరీక్ష ఉదయం 10 గంటల నుంచి 12:30గంటలు కాగా.. అరగంట ముందుగానే ఉదయం 9:30గంటలకే గేట్లు మూసివేస్తుండటంతో అభ్యర్థులకు ఆశనిపాతంగా మారిందని నిరుద్యోగులు వాపో తున్నారు. గ్రూప్-3 పరీక్ష మొదటి రోజు మహబూబ్‌నగర్ జిల్లాలో నిమిషం నిబంధన అమలుతో 12మంది అభ్యర్థు లు పరీక్షకు దూరమయ్యారు. ఉదయం 9:30గంటల తర్వాత ఒక్కటంటే ఒక్క నిమిషం మాత్రమే ఆలస్యంగా రావడంతో కనికరం లేకుండా అధికారులు పరీక్షకు తమను దూరం పెట్టారని అభ్యర్థులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వద్ద ఆరు గురు అభ్యర్థులను అధికారులు పరీక్షకు అనుమతించలేదు. బాలికల జూనియర్ క ళాశాలలో ఇద్దరు, మహా త్మాగాంధీరోడ్ ఉన్నత పాఠశాల వద్ద ముగ్గురు, పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఒకరు ఆలస్యంగా వచ్చి అధి కారులను వేడుకున్నా.. పట్టించుకోలేదు. జిల్లా కేంద్రంలో బాలికల జూనియర్ కళా శాల కేంద్రంలోకి వెళ్లిన అభ్యర్థిని మహిళా డిగ్రీ కళాశాలకు వెళ్లాలని సూచిం చడంతో ఓ కానిస్టేబుల్ తన ద్విచక్ర వాహనంపై ఆమెను నిమిషం వ్యవధిలో తీసుకురాగా.. అప్పటికే 9:31గంటల కావడంతో అధికా రులు లోపలికి అనుమతించలేదు. అదే విధంగా స్పెషల్ బ్రాంచ్ ఏఎస్సై వెంకట్రా ములు ఓ అభ్యర్థిని పరీక్షా కేంద్రానికి తీ సుకువచ్చారు. కొందరు తాము పల్లెటూర్ల నుంచి వచ్చామని అనుమతించాలని కోరి నా ఫలితం లేకుండా పోయింది. దీంతో చేసేదేమిలేక నిరాశతో వెనుదిరిగారు. మరి కొందరు అభ్యర్థినులు కన్నీటి పర్యంతం అ య్యారు. ఒక అభ్యర్థి ఏకంగా గేటును తోసి తన ఆవేదన, ఆక్రోశం వ్యక్తం చేశారు. ఎ న్నో నెలలుగా రాత్రింబవళ్లు కష్టపడి చది వానని.. బస్సు ఆలస్యం కారణంగా ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినట్లు తెలిపాడు. చాలాచోట్ల బస్సులు నిలపకపోవడంతో నా నా తంటాలు పడాల్సి వచ్చిందని తమకు న్యాయం చేయాలని అభ్యర్థులు కోరారు.

గాంధీజీ చరిత్రను తెలుసుకోవాలి

- రిటైర్డ్ డీఈవో శివార్చక విజయ్‌కుమార్

భూత్పూర్, నవంబర్ 17 : నేటితరం విద్యార్థులు మహాత్మాగాంధీ జీవిత చరి త్రను తెలుసు కోవాలని రిటైర్డ్ డీఈవో శివా ర్చక విజ య్‌కుమార్ అన్నారు. ఆదివారం ఆయన ప్రారంభించిన సత్యశో ధ పాద యాత్ర భూత్పూర్‌కు చేరగా కేజీబీవీ, మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలల ఉపా ధ్యాయ బృందం, విద్యార్థులు ఘనస్వాగ తం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో అల జడులు, అశాంతియుత వాతావరణం నెల కొన డానికి మహాత్ముల ఆశయాలను విస్మ రించడమే కారణమని అన్నారు. నాడు స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్ముడు ఎన్నో త్యాగాలు చేసి, ఎన్నో అవమానాల ను ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. నేడు స్వాతంత్ర్య భారత డేంలో జరు గుతున్న అరాచకాలపై ఎవరూ స్పందించక పోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. గాం ధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరికీ చేరేలా స త్యశోధన పేరుతో గత అక్టోబర్ 2వ, తేదీన (గాంధీ జయంతి)100 రోజుల్లో 1000 కిలో మీటర్ల పాదయాత్ర చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 47రో జుల్లో 510 కిల్లో మీటర్ల పాద యాత్ర పూర్తి చేయగా, 20 వేల మంది విద్యార్థులను నేరుగా కలిసినట్లు ఆయన తెలిపారు. అలంపూరు జోగుళాంబ సన్నిధి నుంచి ప్రారంభించిన పాదయాత్ర అయి జ, గట్టు, మల్దకల్, గద్వాల, జూరాల ప్రా జెక్టు మీదుగా మక్తల్, ఊట్కూర్, నారాయ ణపేట, కోస్గి, కోయిల్‌కొండ, మీదుగా మహబూబ్‌నగర్, నవాబ్‌పేట, జడ్చర్ల నుంచి భూత్పూర్ చేరుకున్నట్లు తెలిపా రు. కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

విజయ్‌కుమార్‌కు స్వాగతం పలుకుతున్న భూత్పూర్ కేజీబీవీ విద్యార్థులు

ప్రైవేట్ దవాఖానల్లో ఫీజుల దోపిడీ అరికట్టాలి

నారాయణపేట, నవంబర్ 17 : రాష్ట్రం లో, జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ దవాఖా నల ఫీజుల దోపిడీని అరిక ట్టాలని పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు ప్రతాప్, కార్యదర్శి ఈశ్వర్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కార్యా లయంలో ప్రగతి శీ యువజన సంఘం, ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు దవాఖానల్లో ఫీజుల దోపిడీ అరికట్టాలి, ప్రభుత్వ దవాఖానల్లో మెరు గైన వైద్యం అందించాలని కోరుతూ చేపట్టనున్న ఉద్య మానికి సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల యాజమా న్యాలు ప్రజల దగ్గర అనేక టెస్టుల పేరుతో ఫీజుల దోపిడీ చేస్తున్నాయన్నారు. ప్రభు త్వం స్పందించి కార్పొరేట్ వైద్యాన్ని పూర్తి గా స్వాధీనం చేసుకొని ప్రభుత్వ దవాఖాన లను మెరు గుపర్చాలని కోరారు. సమావే శంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అంజి, రాము, శ్రీను, బాలకృష్ణ, మల్లేశ్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338958-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

పాలమూరులో గ్రూప్-3 ప్రశాంతం

- మొదటి రోజు పరీక్షకు 54శాతం అభ్యర్థులు హాజరు
- పరీక్షా కేంద్రాలు తనిఖీ చేసిన కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్‌లో సెంటర్‌లో హాల్‌టికెట్ నెంబర్లు సరిచూసుకుంటున్న అభ్యర్థులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 17 : టీజీపీఎస్సీ చేపట్టిన గ్రూప్-3 పరీక్షలు ఆదివారం మహబూ బ్‌నగర్ జిల్లాలో ప్రారంభమయ్యాయి. మొద టి రోజు జిల్లావ్యాప్తంగా మొత్తం 52 పరీక్షా కేంద్రాల్లో రెండు పేపర్లకు పరీక్షలు నిర్వహించారు. గ్రూప్-3 పరీ క్ష నిర్వ హణలో మొదటిరోజు పేపర్ 1కు 54.69 శా తం మంది అభ్యర్థులు, పేపర్ 2కు 54.13 శాతం మం ది హాజర య్యారు. ఉదయం పూట మొత్తం 19, 465 మంది అభ్యర్థులకు గానూ 10,646 హాజరు కాగా, మధ్యాహ్నం 10,538 మంది హాజరయ్యారు. గండీడ్ మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన బన్నమ్మ తన నాలుగు నెలల బిడ్డ పునీత్‌రాంతో పరీక్షకు హాజ రైంది. తిమ్మాజిపేట మండలం ఎదిరపల్లి గ్రామానికి చెందిన 8 నెలల గర్భిణి అశ్విని పరీక్షకు తన కుటుంబ సభ్యులు అమ్మ, అమ్మమ్మ, మావయ్యలతో కలిసి వచ్చింది.

అభ్యర్థులకు తప్పని తిప్పలు

మహబూ బ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులు కొందరు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొన్నారు. బాలికల జూనియర్ కళాశాల లోకి వెళ్లే మార్గం ప్రధాన రహదారి నుంచి ఎగుడుది గు డుగా గోతులతో ఉండడంతో దివ్యాంగులు, గర్భిణులు భయం భయంగా కేంద్రంలోకి వెళ్లాల్సి వచ్చింది. చాలా కేంద్రాల్లో అభ్యర్థుల తల్లిదండ్రులు, చంటి బిడ్డలతో వచ్చిన వారికి ఎలాంటి సదుపా యాలు కల్పిం చకపోవ డంతో రహదారులు, వాహనాల నీడన, చెట్ల కింద కూ ర్చోవాల్సి వచ్చింది. ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల, బాలికల జూనియర్ కళాశాల సమీపంలో ఉండడంతో తొందరలో ఇటు వెళ్లాల్సిన వారు అటు.. అటువెళ్లాల్సిన వారు ఇటు వెళ్లి మళ్లీ తిరిగి అస లైన కేంద్రానికి చేరుకో వ డానికి ప్రయత్నించేలోపు కొందరు పరీక్షకు దూరం కావాల్సి వచ్చింది.

కేంద్రాలు తనిఖీ చేసిన కలెక్టర్

మహబూ బ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయిపాల మూరు యూనివర్సిటీ, అల్మ డా కాలేజ్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, జేపీఎన్ కళాలోని పరీక్షా కేంద్రా ల తోపాటు ఎంవీఎస్ డిగ్రీ కళాశాల, మౌంట్‌బాసిల్ హైస్కూలోని కేంద్రాన్ని తనిఖీ చేశారు. పరీక్షల నిర్వ హణ తీరును పరిశీలించారు. పరీక్షలు సజావుగా జరి గేలా చర్యలు తీసుకోవాలని ఇన్విజిలేటర్లకు, సంబం ధిత అధికారులకు సూచించారు.

పీయూ పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేందిరబోయి

పటిష్ట పోలీసు బందోబస్తు : ఎస్పీ జానకి

టీజీపీఎస్సీ గ్రూప్-3 పరీక్షల నేప థ్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఎస్పీ డీ జానకి మహబూ బ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పలు పరీక్షా కేం ద్రాల్లో తని ఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీ ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వద్ద ఎస్పీ మాట్లా డుతూ మొత్తం 52 కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ నేప థ్యంలో కేంద్రాలను 10 రూట్లుగా విభజించి ఎస్పీతో పాటు ఇద్దరు అదనపు ఎస్పీలు, 4 డీఎస్పీలు, 10 సీఐ లు, 23మంది ఎస్సైలు, 250కి పైగా పోలీసులతో బం దోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ తోపాటు 163 బీఎన్ఎ స్ఎస్ అమలు పర్చి నట్లు తెలిపారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘట నలు జరగకుండా చర్యలు చేపట్టడంతో పరీక్షలు ప్రశాం తంగా ముగిశాయని పేర్కొన్నారు.

పేటలోనూ ప్రశాంతంగా..

- కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

పరీక్షాకేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట, నవంబర్ 17 : జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన గ్రూప్-3 పరీక్ష ప్రశాంతంగా ముగి సింది. పరీక్ష నిర్వహణకు గానూ మొత్తం 13 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం జరి గి న పరీ క్షలో మొత్తం 4,024 మంది పరీక్షలు రాయాల్సి ఉం డగా 2,353 మంది హాజరయ్యారు. 1671 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 2,354 మంది హాజరు కాగా 1,670 మంది అభ్యర్థు లు గైర్హాజర య్యారు. కలెక్టర్ సిక్తాపట్నాయక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రవితేజ టాలెంట్ స్కూల్, ద్వారకా స్కూల్‌లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఆయా కేంద్రాల్లో వసతి సౌకర్యాలను పరిశీ లించి పలు సూచనలు చేశారు. పరీక్ష సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వ హించాలని అధికారులను ఆదేశించారు. అదేవి ధంగా ఎస్పీ యోగేశ్‌గౌతమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బ్రిలియంట్ గ్రామర్ స్కూల్, సాంఘిక సంక్షేమ గురు కుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్పీ తెలిపారు. పరీక్షా పత్రాలు స్ట్రాంగ్ రూంకు చేరే వరకు అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులకు సూచించారు.

అభ్యర్థులను తనిఖీ చేస్తున్న అధికారులు

కుటుంబ సభ్యులకు బిడ్డనందిస్తున్న అభ్యర్థి

డిగ్రీ కళాశాల వద్ద సూచనలు చేస్తున్న ఎస్పీ జానకి

నేటి ప్రజావాణి రద్దు

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, నవంబర్ 17 : గ్రూప్-3 పరీక్షల నిర్వహణ, డెడికేటెడ్ బీసీ కమిషన్ మహబూ బ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా భిప్రాయ సేకరణ నేప థ్యంలో సోమవారం (ఈ నెల 18న) ప్రజా వాణి కార్యక్రమం రద్దు చేసినట్లు కలెక్టర్ విజయేందిర బోయి ఆదివారం ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విష యాన్ని గమనించాలని పేర్కొన్నారు.

నేటి నుంచి ఆరాధనోత్సవాలు

నారాయణపేట టౌన్, నవంబర్ 17 : పట్టణంలోని సుభా ష్ చో క్‌లో ఉన్న అవధూత నర్సింహా స్వామి 133 వ ఆరాధన ఉత్సవాలను సోమవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మఠానికి రంగులు వేసి విద్యుత్ దీపాలతో అలంకరించి ఉత్సవాలకు సిద్ధం చేశారు. ప్రతిరోజూ ప్రత్యేక పూజ లతో పాటు సాయంత్ర జ్యోతిర్మయి నందగిరి మాత, బాల అవ ధూత ప్రకాశనంద సరస్వతీస్వామి వారి ఊరే గింపు ఉంటుదని, భక్తులు అధికసంఖ్యలో హాజరై ఉత్స వాలను విజయంతం చేయాలని కోరారు.

నేడు జడ్చర్ల మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నిక

జడ్చర్ల, నవంబర్ 17 : జడ్చర్ల మున్సిపల్ చైర్‌ప ర్సన్ ఎన్నికను సోమవారం నిర్వ హించనున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఉన్న దోరేపల్లి లక్ష్మిని గత రెండు నెలల కిందట అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టి చైర్‌పర్స న్ పదవి నుంచి పాలకవర్గం తొల గించింది. అప్పటి నుం చి జడ్చర్ల మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నుకోలేదు ఈనెల 18న చైర్‌పర్సన్ ఎన్నిక ఉండడంతో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు అందరూ క్యాంప్‌నకు వెళ్లా రు. క్యాంప్ వెళ్లిన కౌన్సిలర్లు అందరు నేరుగా మున్సి పల్ కార్యాలయంలో జరిగే చైర్‌పర్సన్ ఎన్నికలో నేరు గా రానున్నారు. జడ్చర్ల మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీకి అత్య ధికంగా కౌన్సిలర్లు ఉన్నారు. దాంతో బీఆ ర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యే అవకాశం ఉంది. మాజీ మంత్రి లక్ష్మారెడ్డి కౌన్సిలర్ అందరితో మాట్లాడి అందులో బీసీ మహిళా కౌన్సిల ర్‌కు అవకాశం ఇవ్వనున్నారు. చైర్‌పర్సన్ ఎవరనేది మాత్రం ఎవరికీ తెలియటం లేదు. మాజీమంత్రి చెప్పి న వారే చైర్‌పర్సన్ అయ్యే అవకాశం ఉన్నది.

వృక్షశాస్త్రంలో సత్వర ప్రవేశాలు

జడ్చర్ల, నవంబర్ 17 : జడ్చర్లలోని డాక్టర్ బీఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ఎమ్మెస్సీ వృక్షశా స్త్ర ంలో చేరాలనుకునే విద్యార్థులకు సత్వర ప్రవేశాలు ఇవ్వనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ నుకన్య ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహించిన ప్రవేశపరీక్ష రాసిన వారు, అదేవిధంగా పరీక్ష రాయని వారు కూడా ఎమ్మెస్సీ వృక్షశా స్త్రములో చేరవచ్చని తెలిపారు. వృక్షశాస్త్రంలో చేరే విద్యార్థులు డిగ్రీలో వృక్షశాస్త్రము ఒక సెబ్జెక్టుగా చదివిన వారు కనీసం 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. అసక్తిగల విద్యార్థులు ఈనెల 18నుంచి 20వ తేదీ వరకు కళాశాలలోని వృక్షశాస్త్ర విభాగాన్ని సంప్రదించాలని సూచించారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

బాధితుడిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

దేవరకద్ర, నవంబర్ 17 : మండలంలోని డోకూర్ గ్రామానికి చెందిన గొల్ల భగవంతు కు మారుడు రమేశ్ ప్రమాదవశాతు మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంక టేశ్వర్ రెడ్డి ఆదివారం సాయంత్రం గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్త కుటుంబానికి బీఆర్ఎస్ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట పీఏసీసీఎస్ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, గ్రామ బీఆర్ఎస్ నాయ కులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

సనాతన ధర్మాన్ని పరిరక్షించాలి : ఎంపీ అరుణ

ప్రత్యేక పూజలు చేస్తున్న ఎంపీ డీకే అరుణ

జడ్చర్ల, నవంబర్ 17 : సనాతనధర్మ పరిరక్షణకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని, సనాతన ధర్మ సంర క్షణ మనందరి బాధ్యత అని ఎంపీ డీకే అరుణ అన్నా రు. జడ్చర్ల మండలంలోని గంగాపూర్ గ్రామశివారు లోని మల యాల స్వామి లక్ష్మీనారాయణ ఆశ్రమంలో గత మూడు రోజులుగా సహస్రరుద్రాభిషేకం వేడుకలు నిర్వ హిస్తున్నారు. ఆదివారం నిర్వ హించిన రుద్రా భిషే కంలో ఎంపీ పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంప్రదా యాలను కాపా డేందుకు ఆశ్రమం చేస్తున్న కృషి అభినంద నీయమన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

నారాయ ణపేట టౌన్, నవంబర్ 17 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో విఫలమైందని ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు సలీం, ప్రధాన కార్య దర్శి ప్రశాంత్ అన్నారు. ఆదివారం పట్టణంలో ఏఐపీ కేఎంఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెం టీలు అమలు చేస్తామని, వ్యవ సాయ కూలీలకు ఏడా దికి రూ.12వేలు జీవన భృతి చెల్లి స్తాకుని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ అమలు పర్చలేదన్నారు. వ్యవ సాయ కూలీలు ఏడాది పొడవునా పని దొరకక వలస వెళ్లి అడ్డా కూలీలుగా, దినసరి కూలీలుగా చాలి చాలని వేతనాలతో బతుకు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవ సాయ కూలీల సమస్యలు పరిష్కరించా లని డిమాండ్ చేస్తూ ఈనెల 20 నుంచి 30వరకు ఆందో ళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నా రు. 25న అన్ని మండల కేంద్రాల్లో ధర్నాలు చేపడ తా మని, 30న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ఆందోళన కార్యక్రమాల్లో వ్యవసాయ కూలీలు అధికసంఖ్యలో పా ల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా ఉపా ధ్య క్షులు హాజిమ ల్లాగ్, వెంకట్రా ములు, నర్సిం హులు, సహాయ కార్యదర్శి కనకరాయుడు, మల్లే శ్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సలీం

రైలు ఢీకొని పంచాయతీ కార్మికుడి మృతి

దేవరకద్ర, నవంబర్ 17 : రైలు ఢీకొని గ్రామ పంచాయతీ కార్మికుడు మృతి చెందిన ఘటన దేవరక ద్రలో ఆదివారం చోటు చేసుకున్నది. ఎస్సై సయ్యద్ అక్బర్ తెలిపిన వివరాల ప్రకారం.. నర్వ మం డలకేంద్రానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికుడు నర్సింహులు (41) శనివారం ఇంట్లో కురుమూర్తి జాత రకు వెళ్లి వస్తానని చెప్పి వచ్చాడు. ఆదివారం దేవరక ద్రకు వచ్చిన ఆయన ఎస్సీ కాలనీ సమీపంలో రైలు పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు రైలు ఢీకొని అక్క డిక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్సై వెల్ల డించారు.

వైభవంగా కాళికాదేవీ ఉత్సవాలు

కాళికాదేవీ ఆలయంలో కలశ పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

పాల మూరు, నవంబర్ 17 : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతికాలనీ దేవీనగర్‌లో ఆదివారం కాళికా డేవి ఆలయ 20వ వార్షికోత్సవం సందర్భంగా ఉదయం ప్రాతఃకాలపూజ, సుప్రభాత సేవ, దివ్య డేవారాధన, అష్టోత్తరశత గంగాజలఘటా భిషేకం, అలం కరణ, దివ్యదర్శనం, సహస్ర పుష్పార్చన, మంగళనీరాజన పూజలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా పదో తరగతి, ఇంటర్, డిగ్రీలో ఉత్తమ ఫలితాలు సాధించిన నీలికుల విద్యార్థులకు దాతలతో విద్యాప్రోత్సా హక బహుమతులను అందజేశారు. కార్యక్ర మంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి మాందువాద వెంకటేశ్, వస్త్ర వితరణ దాతలు, ఆలయ అర్చకులు, నీలికుల విద్యార్థులు వారి తల్లితండ్రులు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

జడ్చర్ల, నవంబర్ 17 : జడ్చర్ల మున్సిపాలి టీలోని కావేరమ్మపేట గ్రామం దగ్గర 44వ జాతీయ రహదారిపై ఉన్న బంగారు మైసమ్మ ఆలయ 9వ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. బంగారుమైసమ్మ దేవతను ప్రతిష్ఠించి 9 ఏండ్లు పూర్తిచేసుకున్నం దున ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి వేద పండితులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గోనెల నరేం దర్, విజయకుమార్, చంద్రశేఖర్, బుక్క శివకుమార్, నాగరాజు, నరేశ్, రాఘవేణి దంప తులు, రమేశ్ తదితరులు ఉన్నారు.

సమగ్ర సర్వేను పరిశీలించిన ప్రత్యేకాధికారి


ఎర్రవల్లితండాలో సర్వే అధికారులతో రాష్ట్ర అబ్జర్వర్ రవిచంద్ర

మహబూ బ్‌నగర్ మున్సిపాలిటీ, నవంబర్ 17 : సమగ్ర కుటుంబ సర్వే రాష్ట్ర ప్రత్యేక పరి శీకుడు రవిచంద్ర ఆదివారం మహబూ బ్‌న గర్ జిల్లా కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పట్ట ణంలోని టీడీ గుట్ట, వీరన్నపేట, ఎర్రవల్లితండా, అప్పన్నపల్లి తది తర ప్రాంతాల్లో సర్వే తీరును పరి శీలించారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి సర్వేలో ప్రతి కు టుంబం వివరాలు సేకరించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్ర మాల్లో మహబూబ్‌నగర్ మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, విద్యా శాఖ సీఎంవో బాలు యాబవ్, ఎంఆర్ఐ సుదర్శన్ పాల్గొన్నారు.

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

భూత్పూర్, నవంబర్ 17 : గ్రామాల్లో ఇంటింటి సర్వేను పకడ్బం దీగా నిర్వహించాలని తాసీల్దార్ రెహమాన్ ఎన్యుమ డేట్లకు సూచిం చారు. ఆదివారం ఆయన మండలంలోని తాటికొండ, అన్నాసాగర్ గ్రామాల్లో జరుగుతున్న ఇంటింటి సర్వేను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్ణీత గడు వుల్లోగా సర్వేను పూర్తి చే యాలని ఆదేశించారు. అనంతరం తాటికొండ రైస్‌మిల్లులో ధాన్యం కొను గోలు విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పంచా యతీ కార్యదర్శులు బాలరాజు, నసీర్ తదితరులు ఉన్నారు.

ఆర్ఎన్ఆర్ వరి @ రూ. 2701

నవాబ్‌పేట, నవంబర్ 17 : నవాబ్‌పేట వ్యవసాయ మార్కెట్‌లో ఆర్ఎన్ఆర్ సన్నరకం ధాన్యానికి ఆదివారం క్వింటాకు గరిష్ఠంగా రూ.2,701 ధర లభించినట్లు మార్కెట్ కార్యదర్శి రమేశ్‌కుమార్ తెలి పారు. అలాగే మొక్క జొన్న ధాన్యానికి క్వింటాకు రూ.2,414 ధర లభించినట్లు ఆయన వివరించారు. ఆదివారం ఒక్కరోజే మార్కెట్‌కు 5165బస్తాల ఆర్ఎన్ఆర్ ధాన్యం వచ్చిందని, అలాగే 1484 బస్తాల మొక్క జొన్న, 504బ స్తాల హంస దొడ్డు రకం ధాన్యం వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఆర్ఎన్ఆర్ సన్నరకం ధాన్యానికి కనిష్ఠంగా రూ. 2019 ధర లభించిందని తెలిపారు. సమయానికి టెండర్లు వేసి ధాన్యం కొను గోలు చేసినట్లు ఆయన తెలిపారు.

19న రామస్వామికొండకు జగద్గురు రాక

జగద్గురు స్వామిజీని ఆహ్వానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

మూసాపేట, నవంబర్ 17 : మూసాపేట మండల కేంద్రంలోని రామస్వా మికొండ